క్లుప్తంగా

క్షయ రహిత సమాజమే లక్ష్యం

అర్వపల్లి: క్షయ రహిత సమాజమే టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమ లక్ష్యమని మండల వైద్యాధికారి భూక్యా నగేష్‌నాయక్ అన్నారు. మండలంలోని కోమటిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండటం, బరువు కోల్పోవడం, తెమడలో రక్తజీరలు, రాత్రివేళ జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 15 మందికి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో టీబీ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ఎల్‌టీ చొక్కయ్య, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్‌ఎం ఊర్మిళ, ఆశ కార్యకర్త శోభ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి



అర్వపల్లి పీహెచ్‌సీలో అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

అర్వపల్లి : సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి భూక్యా నగేష్‌నాయక్ సూచించారు. సీపీఆర్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది, రోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, నర్సింగ్ అధికారులు సునీత, కళమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో విఫలం



తిరుమలగిరిలో కాంగ్రెస్ బాకీ కార్డులను పంచుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి విమర్శించారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తిరుమలగిరిలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తక్షణమే ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీశ్, పట్టణ శాఖ అధ్యక్షుడు ఎం.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

బంద్‌ను జయప్రదం చేయాలి



తిరుమలగిరి (తుంగతుర్తి) : పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

నూతనకల్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌తో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించే రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని బీసీ సంఘం జిల్లా నాయకుడు వేల్పుల రఘు కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు భవానీశంకర్, మల్లయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం తిరుమలగిరిలో బంద్‌కు సంబంధించిన ప్రచార పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కొంగరి బ్రహ్మం, యాదగిరి, మురళీ, వెంకన్న, సోమనారాయణ, రాజు, వెంకన్న, జంపాల రాజు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 30 మందికి ఉద్యోగాలు

ఆత్మకూర్ (ఎస్) (సూర్యాపేట) : మండల పరిధిలోని నెమ్మికల్‌లో ఏఎస్‌ఎం ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్, ఏఎస్‌ఎం హాస్టల్ ఆధ్వర్యంలో ఈసిక ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ సంస్థ సహకారంతో బుధవారం జాబ్‌మేళా నిర్వహించారు. 100 మంది హాజరు కాగా 30 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఇన్‌స్టిట్యూషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ గంపల సృజన్‌కుమార్, డైరెక్టర్ గంపల మౌనిక తెలిపారు. కార్యక్రమంలో క్రీస్తు రాజు దేవాలయం చర్చి ఫాదర్ పలస అలెగ్జాండర్, గోరేలు రఘువర్మ, ప్రవళికవర్మ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు కొత్త భవనాలు



జాజిరెడ్డిగూడెంలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనం



బొల్లంపల్లిలో పూర్తి కావొస్తున్న భవన నిర్మాణం

- జాజిరెడ్డిగూడెం మండలంలోని 5 గ్రామాల్లో నిర్మాణాలు
- ఒక్కో భవనానికి రూ.20 లక్షలు కేటాయింపు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో సొంత భవనాలు లేని పంచాయతీలకు ప్రభుత్వం కొత్త భవనాలు మంజూరు చేసింది. మొత్తం 5 గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో భవన నిర్మాణాలు చేపడుతున్నారు. ఒక్కో భవనాన్ని రూ.20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నారు. మండలంలోని బొల్లంపల్లి, రామన్నగూడెం, వేల్పుచర్ల గ్రామాల్లో భవనాల నిర్మాణ పనులు పూర్తి కావొస్తున్నాయి. కాగా, జాజిరెడ్డిగూడెంతో పాటు కుంచమర్తి గ్రామాల్లో నిర్మాణాలు జరుగుతున్నాయి. అధికారులు అన్ని వసతులతో భవన నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలను అద్దె భవనాల్లో నడిపిస్తున్నారు. వాటిలో కనీస వసతులు కొరవడి ప్రజలు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ భవనాల నిర్మాణం పూర్తయితే ఇబ్బందులు తొలగిపోనున్నాయి.

పిల్లర్ల నిర్మాణ పనులు చేస్తున్నారు



కుంచమర్తిలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు కాగా పనులు మొదలయ్యాయి. ప్రస్తుతం పిల్లర్ల నిర్మాణ పనులు చేస్తున్నారు.

– దల్వాయి శ్రీధర్, కుంచమర్తి

50 ఏళ్ల తర్వాత కొత్త భవన నిర్మాణం



జాజిరెడ్డిగూడెంలో 50 ఏళ్ల కిందట నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం శిథిలం కావడంతో విషయాన్ని ఎమ్మెల్యే సామేలు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రూ.20 లక్షలు మంజూరు చేయించారు. దీంతో పాత భవనాన్ని తొలగించి కొత్తది కడుతున్నారు.

– గుడిపల్లి మధుకర్‌రెడ్డి, జాజిరెడ్డిగూడెం

ఎస్సారెస్పీ రెండో దశకు బీఎన్ రెడ్డి పేరు పెట్టాలి



సూర్యాపేట : బీఎన్ రెడ్డి విగ్రహం వద్ద మాట్లాడుతున్న న్యాయవాదులు



తిరుమలగిరి (తుంగతుర్తి) : తాటిపాములలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

సూర్యాపేట : ఎస్సారెస్పీ రెండో దశకు దివంగత మాజీ ఎంపీ భీమిరెడ్డి నర్సింహారెడ్డి (బీఎస్ రెడ్డి) పేరు పెట్టాలని న్యాయవాదులు నల్లగుంట్ల అయోధ్య, జిలకర చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం వద్ద సహచర న్యాయవాదులతో కలిసి వారు మాట్లాడారు. 1996లో నాటి సీఎం చంద్రబాబు నాయుడును తిరుమలగిరి సమీపంలోని ప్రగతినగర్‌కు రప్పించి శ్రీరామ్ సాగర్ రెండో దశకు శిలాఫలకాన్ని వేయించిన ఘనత బీఎస్ రెడ్డికే దక్కుతుందన్నారు. కేంద్ర జలవనరుల శాఖ నుంచి ప్రాజెక్ట్‌కు క్లియరెన్స్ ఇప్పించింది కూడా బీఎస్ రెడ్డి అని గుర్తు చేశారు. బీఎస్ రెడ్డి సంస్మరణ సభలో కూడా ఆనాటి మంత్రులు జానారెడ్డి, దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డిలు శ్రీరాం సాగర్‌కు భీమిరెడ్డి పేరు పెట్టేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు మోదుగు వెంకట్‌రెడ్డి, చిరంజీవి, దంతాల నారాయణ, సీహెచ్.వెంకట్ రెడ్డి, నాయకుడు వరికుప్పల వెంకన్న పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : ఎస్సారెస్పీ రెండో దశకు బీఎస్ రెడ్డి పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య ఆధ్వర్యంలో తాటిపాముల గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. కందుకూరి ప్రవీణ్, చంద్ర నారాయణ, అబ్రహం, వెంకటయ్య, కాంతయ్య, రాములు, అవిలయ్య, అంజయ్య పాల్గొన్నారు.

నాగారం : శ్రీరాం సాగర్ రెండో దశకు బీఎస్ రెడ్డి పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రగతి నగర్‌లో బీఎస్ ప్రాంగణం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తాటికొండ సీతయ్య, జోగునూరు సుందర్‌రావు, పోరెల్ల లక్ష్మణ్, బూర్గుల ప్రభాకర్, ఈదురు వీరపాపయ్య, ఎల్గెంల యాదగిరి, కందుకూరి కాంతయ్య, చంద్రనారాయణ, సోమయ్య, చైను శ్రీనివాస్‌స్వామి, వెంకటనారాయణ స్వామి, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బంద్‌కు టీజేఎస్ మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న కుంట్ల ధర్మార్జున్

సూర్యాపేట అర్బన్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ జేఏసీ ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు తెలంగాణ జన సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్ తెలిపారు. తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్ అధ్యక్షతన సూర్యాపేటలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలోనే ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యువ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్‌కుమార్ ముదిరాజ్, పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్ గౌడ్, పార్టీ జిల్లా నాయకులు జాటోత్ శ్రీను నాయక్, సుమన్ నాయక్, బీసీ సెల్ జిల్లా నాయకుడు పిట్టల మురళి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

తెలంగాణ బంద్‌కు పూర్తి మద్దతుగా గురువారం సాయంత్రం 5 గంటలకు సూర్యాపేటలోని మహావీర్ ఫుడ్ కోర్ట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు గట్ల రమాశంకర్ తెలిపారు. వివిధ బీసీ సంఘాల బాధ్యులు, సామాజిక ఉద్యమకారులు, దళిత, బహుజనులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన సలహాలు ఇవ్వాలని కోరారు.

తెలంగాణ యువజన సంఘం మద్దతు..

భానుపురి (సూర్యాపేట) : రాష్ట్ర బంద్‌కు తెలంగాణ యువజన సంఘం పూర్తి మద్దతు ప్రకటిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు తెలిపారు. సూర్యాపేటలోని స్పందన డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఆ సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర బంద్‌కు విద్యా, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు భాషపంగు సునీల్, పంతం యాకయ్య, జిల్లా అధ్యక్షుడు విప్లవ కుమార్, ప్రధాన కార్యదర్శి మజాహర్, ధరావత్ నాగేశ్వర్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి మద్దతు ధర

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



మాలిపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



మద్దిరాల : ముకుందాపురంలో ప్రారంభిస్తున్న తీగల గిరిధర్‌రెడ్డి, ముక్కాల అవిలమల్లు యాదవ్



సూర్యాపేట : బాలెంలలో ప్రారంభిస్తున్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

తిరుమలగిరి (తుంగతుర్తి) : రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతినరేశ్, తహసీల్దార్ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, శాగంటి అనసూయరాములు, డానియల్, సుధాకర్, రాములు, రాము గౌడ్, జమ్మిలాల్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం మండలంలో..

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి, వర్ధమానుకోట గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2,389, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2,369 చొప్పున మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతినరేశ్, పీఏసీఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, వైస్ చైర్మన్ యానాల ఇంద్రసేనారెడ్డి, తహసీల్దార్ హరికిశోర్‌శర్మ, ఏఓ బాలకృష్ణ, ఏపీఎం వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య, నాయకులు పానుగంటి నర్సింహారెడ్డి, గుంటకండ్ల అశోక్‌రెడ్డి, నాతి వీరమల్లు, యలమకంటి సోమన్న, బయ్యం వెంకన్న, బండగొర్ల జనార్దన్, కన్నెబోయిన వెంకటభిక్షం, మంగదుడ్ల దశరథ, వేముల రామ్మూర్తి, భాను పాల్గొన్నారు.

మద్దిరాల మండలంలో..

మద్దిరాల : మండలంలోని ముకుందాపురం, పోలుమల్ల, జి.కొత్తపల్లి, చందుపట్ల, రెడ్డిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ అయేషా ఫర్వీన్, ఏఓ అనిషారూహి, ఏపీఎం శ్రీనివాస్, ఏఈఓ అయూషా, మార్కెట్ డైరెక్టర్లు పాక అమృతమల్లు, కొమ్ము వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ ఏలేటి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పచ్చిపాల సుమతి, ఎల్లు స్వప్నమహిపాల్‌రెడ్డి, నాగెల్లి శ్రవణ్‌కుమార్, దగ్గుల మల్లయ్య, బెడద వెంకన్న, సైదులు, లింగరాజు పాల్గొన్నారు.

సూర్యాపేట మండలంలో..

సూర్యాపేట : బాలెంల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామసాని రమేష్, మాజీ ఎంపీపీ భూక్యా కాంత, మాజీ వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్, దండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పందిరి మల్లేశ్ గౌడ్, చందా దాసు, నాయకుడు సంగాని జనార్దన్, మాజీ కోఆప్షన్ సభ్యులు రహ్మతుల్లా, తాడూరి లింగయ్య, మాజీ సర్పంచ్ మారేపల్లి ప్రభాకర్, కె.వేణురెడ్డి, ఎస్.రమణయ్య, ఎం.నారాయణ, పి.రమేశ్, ఎస్.మధు పాల్గొన్నారు.

చివ్వెంల (సూర్యాపేట) : మండల పరిధిలోని గుంజలూరు, వల్లభాపురం, లక్ష్మీనాయక్ తండా, బద్యాతండా, దురాజ్‌పల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను సూర్యాపేట మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. ఏపీఎం వెంకటయ్య, సీసీలు చందు నాయక్, సైదులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు వేములపల్లి వాసుదేవరావు, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



క్రీడా దుస్తులు ధరించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నాగారం : భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని పసునూర్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు దాతల సహకారంతో హెచ్‌ఎం బత్తిని విష్ణుమూర్తి, ఉపాధ్యాయుల చేతులమీదుగా బుధవారం రూ.30 వేల విలువైన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. క్రీడా దుస్తులు బహూకరించిన పాఠశాల పూర్వ విద్యార్థులు పొదిల వెంకన్న, కొంపెల్లి శ్రీను, జటంగి అనిల్, జేరిపోతుల సంతోష్‌కుమార్, వగిలిశెట్టి రామరత్నం, సంద్యాల సత్యనారాయణను హెచ్‌ఎం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరికిషన్, కె.సైదులు, జి.రాజు, విజయలక్ష్మి, వెంకన్న, వీరస్వామి, రాములు, శ్రీదేవి, చారి, వీరయ్య, పద్మ పాల్గొన్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి

నాగారం : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని ఎంఈఓ వాసం ప్రభాకర్ అన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఈటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. భూమి, నీరు, గాలి కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వర్షపు నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు. అనంతరం పాఠశాలలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తమదేనని, ప్లాస్టిక్‌ను నివారించి భూమిని కాపాడుకుంటామని, నీటిని కలుషితం కాకుండా చూస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, ఉపాధ్యాయులు కృష్ణవేణి, శోభారాణి, మధుబాబు, వెంకన్న, వీణ, శంకర్, ఉమాదేవి, కత్తి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ ప్రభాకర్

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు తుంగతుర్తి విద్యార్థి



జక్కి శ్రీకర్

తుంగతుర్తి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న జక్కి శ్రీకర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న శ్రీకర్ ఉత్తమ ఆటతీరు ప్రదర్శించడంతో అతడిని ఈ నెల 16 నుంచి 19 వరకు రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక చేశారు. బుధవారం పాఠశాల హెచ్‌ఎం ప్రవీణ్‌కుమార్, పీడీ యాకయ్య, ఉపాధ్యాయులు శ్రీకర్‌ను అభినందించారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

నడిగూడెం : చట్టాలపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కృషి, పట్టుదలతో ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. నడిగూడెం ఎస్‌ఐ అజయ్‌కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం జయంతి

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం దివంగత మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు ఎం.సైదులు, రషీద్‌ఖాన్, శౌరీ, వెంకటేశ్వర్‌రావు, అన్నపూర్ణ, నర్సింహారావు, నాగమణి, అశ్రోస్, భానుమతి, జానయ్య, రామ్మూర్తి, బికోజి, బాలు, యాదగిరి పాల్గొన్నారు.

పేదలకు ఆహారం వితరణ



పేదలకు ఆహారం వితరణ చేస్తున్న దాతలు

సూర్యాపేట : లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 రీజనల్ ఆధ్వర్యంలో ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేటలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో బుధవారం పేదలకు ఆహార వితరణ చేపట్టారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ సూర్యాపేట ప్రెసిడెంట్ మిర్యాల సుధాకర్ మనవరాలు సోమిశెట్టి అమృత జన్మదినం, దండా శ్యాంసుందర్‌రెడ్డి తల్లి రంగమ్మ జ్ఞాపకార్థం సుమారు 200 మందికి ఆహార వితరణ చేపట్టారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, సంతోష్, లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్, ఫణికుమార్, గుండా లక్ష్మయ్య, అనంతరావు, త్రివేణి, హరి, మిర్యాల రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వీరయ్య పాల్గొన్నారు.

పశు సంపదను కాపాడుకోవాలి



పెన్‌పహాడ్ : పశువులకు టీకాలు వేస్తున్న మండల పశువైద్యాధికారి వెంకన్న

పెన్‌పహాడ్ : పశువులకు వ్యాపించే సీజనల్ వ్యాధులను నివారించి పశు సంపదను కాపాడుకోవాలని మండల పశువైద్యాధికారి అనంతుల వెంకన్న అన్నారు. బుధవారం మండల పరిధిలోని భక్తాళాపురం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి సోకితే పశువుల్లో పాల ఉత్పత్తితో పాటు సంతానోత్పత్తి తగ్గుతుందని తెలిపారు. వ్యాధి కారణంగా పశువుల నోట్లో పుండ్లు ఏర్పడి మేత తినలేకపోతాయని చెప్పారు. వ్యాధి నివారణ కోసం వేస్తున్న టీకాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గోపాలమిత్రలు పాల్గొన్నారు.

అర్వపల్లి: మండలంలోని కొత్తగూడెం, కోడూరు తదితర గ్రామాల్లో పశువులకు టీకాలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో మండల పశువైద్యాధికారి బి.అర్జున్, వీఎల్‌ఓ పద్మ, ఓఎస్ మధుసూదన్, వి.యాకయ్య, గోపాలమిత్రలు ఆల్దాస్ లింగయ్య, ఎస్.అర్జున్, రైతులు పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి

నూతనకల్ : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి ఎం.రవికుమార్ రైతులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 16న మిర్యాల, 17న అల్లునూరు, 18న లింగంపల్లి, 20న వెంకెపల్లి, 21న చిల్పకుంట్ల, 23న తాళ్లసింగారం, 24న సోమ్లాతండా, 25 బక్కహేమ్లాతండా, 27 టీక్యాతండా, 28న యడవెల్లి, 29న గుండ్లసింగారం గ్రామాల్లో పశువులకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ : హుజూర్‌నగర్ పట్టణంలో ఈ నెల 25న నిర్వహించే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో సింగరేణి కాలరీస్ కమిటీ లిమిటెడ్, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సహకారంతో నిర్వహిస్తున్న జాబ్‌మేళాలో 150 ప్రైవేట్ కంపెనీల ద్వారా 5 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఎంబీఏ, బీటెక్, పీజీ, ఫార్మసీ పూర్తి చేసి 18 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

యూరియా కోసం రైతుల క్యూ

అర్వపల్లి : అర్వపల్లిలోని పీఏసీఎస్‌కు బుధవారం 500 బస్తాల యూరియా రాగా రైతులు క్యూ కట్టారు. దీంతో పీఏసీఎస్ సిబ్బంది రైతులకు 2 బస్తాల చొప్పున పంపిణీ చేశారు. యూరియా మళ్లీ వస్తుందని, రైతులు ఆందోళన చెందొద్దని పీఏసీఎస్ సీఈఓ మేడబోయిన రామస్వామి తెలిపారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తా



నీటిలో పడిపోయిన బియ్యం బస్తాలు

తుంగతుర్తి : రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తాపడిన ఘటన మండలంలోని సంగెం గ్రామ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. హమాలీలు సంగెం గ్రామం నుంచి వెంకపల్లికి 60 క్వింటాళ్ల రేషన్ బియ్యం లోడుతో బయలుదేరారు. ఇటీవల కురిసిన వర్షాలకు సంగెం, వెంకేపల్లి గ్రామాల మధ్యలోని రోడ్డుపై అలుగు పారడంతో నీటి ప్రవాహానికి రోడ్డు ధ్వంసమైంది. ఈ క్రమంలోనే ఆ దారి గుండా వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడటంతో బియ్యం బస్తాలు నీటిలో పడిపోయాయి. హమాలీలకు, డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

విద్యార్థికి ఉపాధ్యాయుల అభినందన



రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నాగారం : మండలంలోని జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎ.రిషివర్ధన్ అనే విద్యార్థి జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) కబడ్డీ పోటీల్లో అండర్–14 విభాగంలో పాల్గొని ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బుధవారం విద్యార్థిని ఎంఈఓ వాసం ప్రభాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు అభినందించారు.